# శిలాశ్రవులు

## కొలెప్పు శివశేఖర్

మూడేళ్ళు గడిచిపోయాయి

బ్రతుకుబండి గతుకుల రోడ్డుమీదే పయనిస్తోంది.

గడిచి పోయిన జీవితాన్ని, కాలాన్ని నెమరు వేసుకుంటూ సంసార రథాన్ని యీడ్చుతూనే వున్నాను.

ఆడదాన్నై పుట్టి ఓ మగాడికి పెళ్లాన్నై వుండి కూడా నేను పొందిన సుఖం, ఆనందం ఏమిటో బ్రతుకులో నేకోల్పోయిందేమిటో అర్థంకాకుండా వుంది

పతి సాంగత్యంలోనే ఆడదాని జీవితం ధన్యమౌతుందని, పతియే ప్రత్యక్షదైవమని, పతికి సేవలుచేసి పూజించుటయే పతివ్రతల లక్షణమని పురాణాలు ఘోషిస్తున్నాయి. ఆడదాన్ని శాసిస్తున్నాయి

పరాయి మగాడి వైపు కన్నెత్తి చూసినా, పన్నెత్తి పలకరించినా, ఎంతో నాగరికతను నేర్చుకున్న - నేర్చుకుంటున్న ఈ సమాజం చెవులు కొరుక్కుంటూనే వుంటుంది

పతివ్రతలనబడే ఆడవారిలో పరాయిమగాడి వూహాలుకూడా మెదలకూడదు అలా మెదిలే అది మానసిక వ్యభిచారమే అవుతుంది. అనగా ఈ రకమైన పతివ్రతలందరూ నా దృష్టిలో పతితలే

మరి ఆనాడు కర్ణుడ్ని ఆరోభర్తగా కోరుకున్న ద్రౌపది ఎలా పతివ్రత అయ్యిందో నాకిప్పటికీ అర్థంకాదు.

ఇదంతా ఎందుకంటే పురాణాలనే ప్రమాణికంగా తీసుకుంటే నేను పతివ్రతనా, కానా అనే సంశయం కలుగుతోంది ఎందుకంటే నాపతికి సేవలు చేసి, పూజించుటయే కాక పోషిస్తున్నాను.

'పోషిస్తున్నాను' అనే మాటను మరోసారి రిపీట్ చేస్తున్నాను.

ఉద్యోగరీత్యా పరాయిమగాళ్ళతో మాట్లాడ్డం చనువుగా వుండటం నాకు తప్పవు.

'చనువుగా' అనే ఊహను దయచేసి, మీ మనసుల్లో క్రియేట్ చెయ్యకండి

మూడేళ్ల మా దాంపత్యం బెడ్‌మీంచి దుమికి ఇంట్లోనించి పరుగెత్తి ఇప్పుడు కోర్టుకెక్కింది.

డైవోర్స్—

అవును నా భర్తకు నేను విడాకులివ్వబోతున్నాను

లోకం ఏమనుకున్నా నన్నెంతగా బయటపెట్టినా నా నిర్ణయం మారదు

అతను తిడితే భరించడానికి కొడితే పడుండడానికి నేనేం అతని పెంపుడు కుక్కను కాను. బానిసను అంతకన్నా కాదు. నిజానికి ఆ చివరి రెండు మాటలు అతనికే వర్తించాలి. కానీ నేను అలా అనడం లేదు భారతస్త్రీ భర్తను తిట్టకూడదు

దాంపత్యజీవితం గురించి ఎన్నో కలలు కన్నాను.

మధురమైన భావాలతో నవవధువునై కన్నెపరువాల్ని తొలిరాత్రి అతనిచెంత పక్కపరిచాను

పెళ్ళిళ్ళు స్వర్గంలోనే నిర్ణయింపబడితే విడాకులు ఎక్కడ తీసుకోవాలి ? నా సన్నిహితులు నా కాపురం గురించి విచిత్రంగా చెప్పుకుంటున్నారు. ఏజన్మలోనో నేను చేసుకున్న ఖర్మ అన్నారు. క్రితం జన్మలో....

అనుభవాల లోతులలో ఆనందపు అంచుల్ని చవిచూశాం. జీవితపు మాధుర్యం అనే అనుకున్నాను. ఆ మాధుర్యం చాలా రాత్రులు శృంగారజలధిలో రసజ్వలించి రగిల్చి రసప్లావితమై పోయింది.

ఆ తిరువాత తెలిసింది అతనికి ఉద్యోగం లేదని !

"ఎందుకు నన్నింత మోసం చేశారు?" అతన్ని నిలేసి అడిగాడు.

"నేను బ్రతకాలిగనక" అన్నాడు నిర్లక్ష్యంగా.

విచిత్రమనిపించింది.

అతను నన్ను కావాలని ఏరికోరి పెళ్లి చేసుకున్నాడు పెళ్ళిచూపులపుడే చెప్పాడు. పెళ్ళవగానే వేరే కాపురం పెట్టాలని అనుకున్నట్టే వేరే కాపురం పెట్టాం.

ఇంతకీ విషయమేమిటంటే అతను నన్ను ప్రత్యేకించి పెళ్లి చేసుకుంది నన్ను చూసి నా అందాన్ని చూసి కాదు. నా ఉద్యోగాన్ని చూసి, నేను సంపాదిస్తున్న జీతాన్ని చూసి నన్ను పెళ్ళి చేసుకున్నాడట!

పైగా అతనిలో వున్న గొప్ప ఆశయాల్ని, ఆదర్శాల్ని నాముందు వొలకబోశాను.

"చూడవోయ్ పెళ్ళాం! (నా పేరు అదికాదు) ఈ సమాజానికి ఏదో ఒక నీతి చెప్పాలని, కనువిప్పు కలిగించాలనీ, నిన్ను కట్నంతీసుకోకుండా పెళ్ళి చేసుకున్నాను. అంతే కాదు, నిన్ను పెళ్ళి చేసుకోవడంలో నేనెంత గొప్ప పనిచేశానో నీకే కాదు. ఈ సమాజానికే అర్థంకాదు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పెరిగిపోతున్న ఈ దేశంలో మన వివాహం చాలాచాలా ఆదర్శమైనది, ఉన్నతమైనది. ప్రస్తుత దేశపరిస్థితుల దృష్ట్యా కులమతాలు సమసిపోవాలన్నా, నిరుద్యోగం మాసిపోవాలన్నా రెండేరెండు మార్గాలున్నాయి మొదటిది ఉన్నవాళ్ళు లేనివాళ్ళను, లేనివాళ్ళు ఉన్నవాళ్ళను పెళ్ళి చేసుకోవాలి రెండోది-నిరుద్యోగులయిన మగాళ్ళందరూ, ఉద్యోగులైన ఆడవాళ్ళను పెళ్ళి చేసుకోవాలి. నేను అనుసరించింది రెండో మార్గం. ఇందులో తప్పులేదు అపుడే ఈ దేశంలో కులమతాలు, నిరుద్యోగం సమసిపోతాయి"

నాకు వళ్ళు మండిపోయింది.

గట్టున వున్నవాడ్ని నీళ్ళలోకి తోసేసి, వాడు ఈత రాక మునిగిపోతుంటే తోసేసినవాడు వడ్డున కూర్చొని వేదాంతం చెపుతున్నట్టుంది.

"మీరు చెప్పినట్టు నిరుద్యోగులయిన మగాళ్ళందరూ ఉద్యోగులైన ఆడవాళ్ళను పెళ్ళి చేసుకుంటే సమస్య తీరిపోతుందా? అసలు ఈ దేశంలో ఎంతమంది ఆడవాళ్ళు ఉద్యోగాలు చేస్తున్నారు? కొద్దిమంది మాత్రమే! మరి మిగిలిన ఆడవాళ్ళు

ఏం కావాలి? వాళ్ళకు పెళ్ళిళ్ళ కానవసరం లేదా? మగాడు ఆర్థిక బలవంతుడయినపుడే పెళ్ళి చేసుకోవాలి" అన్నాను కోపంగా.

అతను చిద్విలాసంగా నవ్వేశాడు

అప్పటికి ఏదో సరిపెట్టుకున్నాను ఇవ్వాళ కాకపోయినా రేపయినా అతనికి ఉద్యోగం వస్తుందని ఆశ పెట్టుకున్నాను.

పగలంతా ఆఫీసులో అలిసిపోయివచ్చే నాకు విశ్రాంతి అనేద అర్ధరాత్రివరకూ దక్కేది కాదు

అతను వంటపని, ఇంటిపని చక్కగా చూసుకునేవాడు. నాకు చాలా కాలంవరకూ తెలీని విషయమేమిటంటే అసలు మా యిద్దర్లో ఎవరు భర్తో, ఎవరు భార్యో అర్థమయ్యేదికాదు.

ప్రతి ఫస్ట్‌కీ టంచన్‌గా ఆఫీసు గేటుముందు నిలబడేవాడు నేను తెచ్చిన జీతాన్ని అక్కడి కక్కడే తీసేసుకొనేవాడు. ఆ సమయంలో నాకు కోపం, దుఃఖం రెండూ ముంచుకొచ్చేవి అతన్ని ఏమీ అనలేక, నన్ను నేను నిందించుకొని ఆనక అ... యింట్లోలేని సమయంలో భోరున ఏడ్చే దాన్ని

ఓ రోజున ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌నుంచి అతనికి ఉద్యోగ నిమిత్తం యింటర్వ్యూ కార్డు వచ్చింది

అతన్ని యింటర్వ్యూకి వెళ్ళమన్నాను.

"వెళ్ళి ఏం చేయమంటావ్?"

"వాళ్ళు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి"

"...తకుముందు చాలా యింటర్వ్యూలకు వెళ్... వాళ్ళు అడిగిన ప్రశ్నలన్నింటికీ కరెక్ట్‌గా ...బులు చెప్పాను. కానీ నాకు ఉద్యోగం ఎవ...చ్చాడు... ఇవ్వలేదు ఇదీ అంతే!"

"ఏమో చెప్పలేం! అదృష్టంవుండాలేగానీ..."

"నాకు అదృష్టం వుంది లేనిదల్లా రికమండేషన్లు. వాళ్ళు అడిగే లంచం"

"మీరు యింటర్వ్యూకు వెళ్ళితీరాలి" కాస్త పెద్దగానే అన్నాను.

"వెళ్ళను"

"ఎందుకు వెళ్ళరు?"

"ఒన్స్ అపాన్ ఏ టైం... అంటే ఒకానొకప్పుడు నేను యింటర్వ్యూకు వెళ్ళాను. ఉదయం నుండి సాయంత్రంవరకూ కడుపు మాడ్చుకొని నిలబడినా నాకు పిలుపు రాలేదు తిండి లేకపోతే పోనియ్. కనీసం సిగరెట్‌కు కూడా డబ్బుల్లేవు వళ్ళు మండి ఆ ఎదురుగా వున్న కిరాణా కొట్లో నా సర్టిఫికెట్లన్నీ అమ్మేసి, సిగరెట్స్ కొనుక్కొని ఓ సిగరెట్ కాల్చుకొని చక్కా ఇంటికిపోయాను ఇప్పుడు నన్ను సర్టిఫికెట్స్ లేకుండా ఎలా యింటర్వ్యూకి వెళ్ళమంటావు?"



నేను నిలువునా కూలిపోయాను అయితే అతనికి ఉద్యోగం వచ్చే ప్రాప్తంలేదా? అతని గురించి నేనింతగా బాధపడుతున్నా కనీసం అతని మొహంలో విచారం కనిపించదేం!

మేరేజెస్ ఆర్ మేడ్ యిన్ హెవెన్–

పెళ్ళిళ్ళు స్వర్గంలోనే నిర్ణయింపబడితే– విడాకులు ఎక్కడ తీసుకోవాలి?

నా సన్నిహితులు నా కాపురం గురించి విచిత్రంగా చెప్పుకుంటున్నారు. ఏ జన్మలోనో నేను చేసుకున్న ఖర్మ అన్నారు. క్రితం జన్మలో నీవే అతనికి రుణపడి వున్నావన్నారు. ఇంకా చాలాదాలా అన్నారు.

అటువంటి మాటలు విన్నప్పుడు కోపం తన్నుకొచ్చేది. అతనిముందు నా కోపాన్ని వెళ్ళబోసేదాన్ని. "కనీసం మీరు ఏదో ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేయండి" అనేదాన్ని.

"ఈ ప్రైవేట్ ఫరమ్స్... బాస్టర్డ్స్. నా దృష్టిలో బ్లడ్ సక్కర్స్ తమదగ్గర పనిచేసే ఉద్యోగస్తుల రక్తాన్ని పీల్చి, వాళ్ళ శ్రమను దోచుకోవటంతప్ప తగిన ప్రతిఫలం ఇవ్వరు"

"అలాగంటే ఎలా? ఏదో విధంగా బతకాలిగా!"

"ఇప్పుడు మన బతుక్కేం లోటు వచ్చిందనీ!"

"నేను ఉద్యోగం చేస్తూన్నంత కాలం మన

ప్రతుక్కేం లోటుండదు. కానీ యింట్లో మగాడు సంపాదిస్తేనే బావుంటుందని నా ఉద్దేశ్యం"

"మనిద్దరిలో ఎవరు సంపాదిస్తేనేం?"

"అది కాదండీ..."

"డోన్ట్ ఆస్క్ ఎనీ క్వశ్చన్స్"

"నాకి ఉద్యోగం చెయ్యాలని లేదు"

"ఏం...మరింత మంచి ఉద్యోగం చెయ్యాలనుందా?"

"కాదు. నేను ఉద్యోగానికి రిజైన్ చేద్దామనుకుంటున్నాను"

అతను వెంటనే మాట్లాడలేకపోయాడు. చాలాసేపటి తరువాత "ఆ పని నీవుచేస్తే...నీకు నేను విడాకులిచ్చేస్తాను" అన్నాడు.

నా గుండెలు పగిలిపోయాయి.

మరోసారి తిరిగ్గా ఏడ్చాను.

అప్పట్లో మా దాంపత్య జీవితం ఇంకా పాతబడలేదుకనుక, మొగుడిమీద మోజు నాలో ఇంకా చావలేదుగనుక అతను ఆ మాట అనడంతో భయపడిపోయాను.

అతన్ని ఎన్నో విధాలుగా మార్చాలనుకున్నాను, సాధ్యం కాలేదు.

ఈ మూడేళ్ళ దాంపత్య జీవితంలో నేను అనుభవించిన మానసికావేదన ఎంతని చెప్పను.

పెళ్ళయిన రెండో సంవత్సరంలో అతను నన్ను అడిగాడు "మనకింకా పిల్లలు పుట్టడంలేదేమిటి?"

అతను అలా అడగటంతో ఎందుకో దుఃఖాన్ని ఆపుకోలేకపోయాను

ఏడ్చేశాను

"అరె! ఎందుకలా ఏడుస్తున్నావ్?"

దుఃఖాన్ని ఆపుకుంటూ అన్నాను, "మీకు తెలీదు..."

"ఏమిటి తెలీదు?"

"ఈ రెండేళ్ళలోనూ మూడుసార్లు నెల తప్పాను"

అతను ఆశ్చర్యంతో నా మొహంలోకి చూస్తూండిపోయాడు.

"ప్రతిసారీ నేను గర్భాన్ని పోగొట్టుకున్నాను"

"ఎందుకు...ఎందుకు చేశావా పని?" చాలా కోపంగా అన్నాడు.

అతనిలో అంత కోపాన్ని నేనెప్పుడూ చూడలేదు అతనిలో కోపాన్నీ, పౌరుషాన్నీ చూడాలనే నా ప్రయత్నమంతా—

"మనకు పుట్టిన పిల్లలు మీలా కాకూడదు"

"ఏమిటే నువ్వనేది?"

"మన పిల్లలు పెద్దవాళ్ళయ్యాక, మీలా ఉద్యోగాలు చేయనంటూ భీష్మించుకొని కూర్చోకూడదు సోమరిపోతుల్లా తయారవకూడదు. అటువంటి పిల్లలు పుట్టకూడదనే గర్భవిచ్ఛిన్నం గావించుకున్నాను"

"యూ డర్టీ స్లట్..." నా చెంప పగిలిపోయింది.



## జాగ్రత్త

"జయా! నిన్ను యిన్ష్యూర్డ్ పార్శిల్లా కలకాలం జాగ్రతగా చూసుకుంటాను" అన్నాడు పోస్ట్‌మాన్ ప్రేమేశ్వరరావు.

"నీ బుద్ధిపోనిచ్చుకున్నావుకాదు" అంది జయ చిరాకుగా.

—జి. ఎస్. శంకరరావు (హైదరాబాద్)

నాలో పౌరుషం ఉవ్వెత్తున లేచింది. మండుతున్న చెంపను తడుముకోకుండా "పెట్టిపోషిస్తున్న పెళ్ళాంమీద చెయ్యి చేసుకోవడానికి సిగ్గులేదు. మీ మీద నేను చేయి చేసుకుంటే సహించగలరా? ఏ జాతి విత్తనంలోంచి ఆ జాతి మొక్కలే మొలకెత్తుతాయి. మీ రక్తాన్ని పంచుకుపుట్టిన పిల్లలకు మీ బుద్ధులే వస్తాయి. కడుపులో ప్రాణం పోసుకుంటున్న పిండాన్ని చంపుకోడానికి నేనెంతగా కుమిలిపోయానో మీకేం తెలుసు ఇప్పుడే చెబుతున్నా మీరు ఉద్యోగం చేస్తేనే నేను పిల్లల్ని కంటాను"

"చేయకపోతే?"

"నేను ఇంతకుముందు చేసిందే యికముందూ చేస్తాను"

"శిశు హత్యకంటే పిండహత్య మహా పాపం!"

"మిమ్మల్ని చేసుకున్నందుకు నేను చేసుకుంటున్న పాపం..."

"అయితే ఏమంటావ్? మరొకడ్ని చేసుకుంటావా?"

"అంతకుమించి మరో మార్గం కనిపించడం లేదు"


"అదే జరిగితే నిన్ను చంపేస్తానే...!"

నా వంటిమీద దెబ్బలు పడిపోయాయి ఇష్టం వచ్చినట్లు నన్ను బాదగొట్టాడు. పావుగంట తర్వాత అతను తన హింసను ఆపి బయటకెళ్ళిపోయాడు.

నేను వళ్ళంతా నెప్పులతో, గాయాలతో మంచానికతుక్కుపోయాను.

ఎప్పుడో అర్ధరాత్రిపూట తిరిగొచ్చిన అతను మగతగా నిద్రపోతున్న నన్ను లేపి "క్షమించు నీ నిర్ణయం చాలా మంచిది. నేనే తొందరపడ్డాను.

శుభవార్త —మాధవ్





## స్పెషల్

"ఏరా రమేష్ నువ్వే హోటల్‌కెళ్ళినా స్పెషల్ కాఫీనే ఎందుకు ఆర్డర్ యిస్తావు" అడిగాడు సతీష్

"ఆం. ఏంలేదు స్పెషల్ కాఫీ అంటే ఆ కప్పుని నీళ్ళతో కడిగి తెస్తారులే అందుకే" చెప్పాడు రమేష్

—జి. ఎస్. శంకరరావు (హైదరాబాద్)

ఇప్పుడు మనకు పిల్లలు లేకపోతేనే మంచిది. పిల్లలు పుట్టుకొస్తే ఖర్చులు పెరిగిపోవూ... మరో పదేళ్ళవరకూ పిల్లల్ని కనమాకు" అన్నాడు.

ఆ తరువాత మిగిలిన రాత్రి నాకు నిద్ర లేకుండా చేశాడు వళ్ళంతా గాయాలతో సలుపెడుతున్నా, అతన్ని దూరంగా తోసేయలేక బాధగా కళ్ళు మూసుకున్నాను. వారంరోజుల వరకూ మంచంమీంచి దిగలేకపోయాను.

అతన్నుంచి సంపాదనపొందలేకపోతే పోనీయ్ కనీసం సంతానాన్ని పొందే యిచ్ఛను కూడా కోల్పోయాను.

అప్పట్నుంచీ మనశ్శాంతి కరువైపోయింది అతనిమీద క్రమేణా ప్రేమబదులు అసహ్యం పెరిగిపోసాగింది

ఆఫీసు అవగానే యింటికి రావాలనిపించడం లేదు కొలీగ్స్‌తో గంటలతరబడి గడిపేయడం అలవర్చుకున్నాను. తరచూ నేను ఆలస్యంగా యింటికి రావడంతో అతనిలో అనుమానాలు-అపార్థాలూ చోటుచేసుకున్నాయి

సంసారం సరిదిద్దుకోవడం ఆడదాని చేతుల్లో వుందంటారు కానీ మా సంసారాన్ని సక్రమమైన మార్గంలో పయనింపచేయడం నా చేతుల్లో లేదంటాను

రోజులు గడిచిపోతున్నాయి

అతని ప్రవర్తనలో మార్పులేదు.

విసిగిపోయాను.

మొగుడిమీద సంసారం మీద రోతపుట్టింది.

నాలో వస్తున్న మార్పుల్ని అతను గమనిస్తూనే వున్నాడు.

నాకు యిష్టంలేక తిరస్కరిస్తుంటే, అతను శాడిస్టులా ప్రవర్తిస్తున్నాడు.

శృంగారంలో శాడిజం వుంటే దానంతనరకం మరొకటి వుండదు

ఎంతకాలం ఈ నరకంలో కాపురంచేయాలి?

ఎన్నో విధాలుగా ఆలోచించి చివరకు తెగించాను.

ఓరోజు ఓకొలీగ్ బర్త్‌డేకి వెళ్ళాను.

పార్టీలో కావాలనే, అంతకుముందు అలవాటు లేకపోయినా 'తాగాను' తాగిన మైకంలో యింటికి చేరాను

నన్నాస్థితిలో చూసిన అతనికి మొదటమతిపోయింది. తరువాత కోపం వచ్చింది.

నాతలకెక్కిన మత్తుదిగజారిపోయేంతవరకూ బాదాడు. ప్రతిఘటించాలనుకున్నాను. సాధ్యం కాలేకపోయింది,

పిచ్చిపట్టినట్టు నా బట్టలన్నీ చింపేశాడు. ఇంకా కోపాన్ని అణుచుకోలేక నా వళ్ళంతా కరిచేశాడు కాళ్ళతో నా పక్కటెముకలమీద పొత్తికడుపుమీద ఎదమీద మొహం మీద తన్నాడు.

నా వళ్ళంతా రక్తమయం అయింది. స్పృహ తప్పుతున్న నన్ను అలాగే యీడ్చుకుపోయి బాత్‌రూమ్‌లో వున్న టబ్‌లోకి ఎత్తివిసిరేశాడు. ఆపై బయటతాళంవేశాడు.

ఆ రాత్రంతా బాత్‌రూంలో నరకాన్ని చవిచూశాను.

ఆ తెల్లారి లాయర్ని కలుసుకున్నాను.

నేను యింతకు తెగిస్తానని అతను వూహించలేకపోయాడు విషయం తెలిసి అతను వణికిపోయాడు.

"విడాకులా... వద్దు... అందుకు నేను వొప్పుకోను... నీకు తెలీదు మొగుడు వదలేసిన ఆడదానికి సమాజంలో విలువ వుండదు. మగాడి అండలేకుండా ఆడది బ్రతకలేదు" అన్నాడు.

"నేను బ్రతగ్గలను. నీమీద ఆధారపడి నేను బ్రతకడంలేదు. ఒక్కసారి నీ స్థితిఏమిటో గుర్తు చేసుకో. నా సంపాదనమీద బ్రతుకుతున్నావ్... పైగా నామీదే అధికారం చెలాయిస్తున్నావ్... నా మీద చేయిచేసుకుంటున్నావ్. నీపీడ వదిలించుకోవడం కంటే నాకు గత్యంతరంలేదు..." అనేసి ఆయింట్లోంచి బయటికొచ్చేశాను. ఇక ఆయింటికి వెళ్ళాలనిపించలేదు.

అతను నన్ను కలుసుకోడానికి చాలాసార్లు ఆఫీసుకి వచ్చినా అందుకు నేను అవకాశాన్నివ్వలేదు.

మా కేసు కోర్టులో నడుస్తున్నంతకాలం నా స్నేహితురాలి యింట్లో వున్నాను.

మనోవర్తి విషయమై కాస్త వాదప్రతివాదనలు జరిగినా, అతనికి ఎటువంటి సంపాదనాలేని కారణంగా అతన్నుంచి మనోవర్తి పొందే ప్రసక్తిని రిఫ్యూజ్ చేశాను.


జడ్జిమెంట్ రోజున అతను లేవనెత్తిన ప్రశ్నలకు నేనే కాదు, అక్కడున్న వాళ్ళంతా స్థంభించిపోయారు

"ఏమిటి నీ అభియోగం?" జడ్జి ప్రశ్న.

"విడాకులు మంజూరు చేయగానే సరి

ఇదొకటా

—కె. సి లలిత



పోతుందా... ఆమే నన్ను కోర్టుకు లాగింది. కనుక న్యాయంగా ఆమె నాకు మనోవర్తి చెల్లించాలి!"

కోర్టు హాలంతా నిశ్శబ్దమైపోయింది.

"అదెలా సాధ్యం... మీ సంపాదనలో కొంతభాగం ఆమెకు మనోవర్తి చెల్లించాలి. కానీ మీకు ఎటువంటి సంపాదనాలేని కారణంగా ఆమె మీనుంచి మనోవర్తిని తీసుకోడానికి నిరాకరించింది కోర్టు ఈ విషయాన్ని మన్నించింది"

"మిలార్డ్! మీరు చెప్పేది బాగానే వుంది అది అందరికీ తెలిసిన విషయమే. సంపాదనపరుడైన ఒక భర్త, తన భార్యకు విడాకులిస్తే ఎటువంటి ఆధారంలేని భార్యకు మనోవర్తి చెల్లించాలి కానీ యిక్కడ సంపాదనాపరురాలైన నా భార్య, ఎటువంటి ఆధారం లేని ఆమె భర్తనైన నాకు విడాకులిచ్చింది. మీన్యాయశాస్త్రం అందరికీ వర్తించేదయితే ఆమె నాకు మనోవర్తి చెల్లించాలి"

అతను అలా ఎదురుతిరుగుతాడని నేనూహించలేదు.

"చెప్పండి మిలార్డ్ నేను నిరుద్యోగిని. ఎలా బ్రతకాలి? ఆమె సంపాదనతో యింతకాలం బ్రతికాను. ఇకముందు నేనెలా బ్రతకాలి?"

"ఉద్యోగం సంపాదించుకో"

"అది మీరు యిప్పించగలరా?"

"కోర్టు వుద్యోగాలు యివ్వదు"

"కనీసం కోర్టు న్యాయాన్ని మాత్రం యిస్తుందా?"

"కోర్టును వ్యతిరేకిస్తున్నావ్"

"అవును. వ్యతిరేకిస్తున్నాను... నాకు న్యాయం జరగలేదు"

"సి. ఆర్. పి. సి. ఒన్ టు ఫైవ్ ప్రకారం ఒక స్త్రీ తన భర్తకు విడాకులిస్తే, ఆ భర్తకు భరణం చెల్లించాలి... కానీ ఆ భర్త అంగవికలుడై వుండాలి లేదా ఆ భర్త ద్వారా స్త్రీవుద్యోగాన్ని పొంది వుంటే ఆమె భరణం చెల్లించక తప్పదు. కాని యిక్కడ మీరు అంగవికలురు కారు. మీ ద్వారా ఆమె వుద్యోగం పొందలేదు మీకు స్వతంత్రంగా బ్రతికే అవకాశం వుంది కనుక ఆమె ఎట్టి పరిస్థితుల్లోనూ మనోవర్తి చెల్లించే ప్రసక్తేలేదు"

చివరికి విడాకులు పొందగలిగేను.

ఇంతవరకూ నా బ్రతుకులో గడిచిపోయిందంతా పీడకల అనుకున్నాను అతనితో నేను గడిపిన జీవితాన్ని తలుచుకుంటుంటే మొత్తం మగజాతిమీదే అసహ్యం కలిగింది

నా బంధువర్గంలో నా విషయం ఎక్కువ సంచలనం కలిగించింది

పదిమంది మగాళ్ళ మధ్య తిరిగేదాన్ని కనుక, అందునా వుద్యోగస్తురాల్ని కనుక నాకు పరాయి మగాళ్ళతో ఫిజికల్ కాంటాక్టు వుందట అందుకే మొగుడికి విడాకులు యిచ్చేశానట.

విడాకులు తీసుకున్న తర్వాత కూడా ఆ యింటికి వెళ్ళలేదు



## వాగుడు

డాక్టర్ దగ్గరకెళ్ళాడు వాగేశ్వరరావు

"డాక్టర్! నాకు వాగుడు ఎక్కువైపోయిందండి. ఒక్క నిముషం కూడా మాట్లాడకుండా వుండలేకపోతున్నాను ఏదైనా మందివ్వండి" అన్నాడు.

"మీకింకా పెళ్ళియినట్టులేదు వెంటనే పెళ్ళిచేసుకోండి." అన్నాడు డాక్టర్.

-హిరణ్యమూర్తి (విశాఖపట్నం)

జీవితంలో ఎన్నడూ అతని మొహం చూడకూడదనుకున్నాను.

ఆఫీసు దగ్గరలో యిల్లు చూసుకున్నాను.

ఇప్పుడు నేను ఒంటరిని స్వేచ్ఛాజీవిని

చాలామంది నన్ను అడిగారు "మీరు మళ్ళీ పెళ్ళి చేసుకుంటారా" అని.

పెళ్ళి అనేమాటను తలుచుకుంటుంటే గుండెల్లో దడపుడుతోంది నేను చేసింది రెండేళ్ళ కాపురం అయినా ఇరవయ్యేళ్ళ అనుభవాన్ని చవిచూశాను

అయినా నేను పెళ్ళిచేసుకోడానికి సిద్ధపడినా నన్ను చేసుకొనేందుకు ముందుకు వచ్చే మగాడెవడు?

రెండో పెళ్ళి మగాడికి జరిగినంత తేలిగ్గా ఆడదానికి జరగదు.

రెండో పెళ్ళివాడుకూడా కన్నెపిల్లే కావాలని కోరుకుంటాడు కాని కన్యకానిదాన్ని కోరుకోడు.

వివాహం కూడా ఈ సమాజంలో వ్యాపారంగా మారిపోయింది.

సంసారం అనే కిరాణాకొట్టు నడపడానికి మొగుడూ పెళ్ళాలు భాగస్వాములు


అన్ని వుద్యోగాలకూ పూర్వానుభవాన్ని అడుగుతారేగాని పెళ్ళి చేయబోయే ముందు ఆ కాబోయే దంపతుల్ని సంసారం చేయడానికి మీకున్న పూర్వానుభవం ఏమిటి అని అడగరేం?

జీవితంలో ఏతోడూ లేకుండా నేనిలాగే ఉండిపోతానా?

రెండో పెళ్ళి చేసుకోవడం మంచిదేనా?

ఒకసారి తెలియక తప్పుచేశాను ఇప్పుడు తెలిసి తెలిసి మరో తప్పును చేయలేను. కనుక రెండో పెళ్ళి ఆలోచన్ని మానుకున్నాను.

వెళ్ళు —ఎమ్ బి. కిషన్





## పెళ్ళిరోజు

"రఘు ! నీ పెళ్ళిరోజు ఎప్పుడు" అడిగాడు రవి.

"1947 ఆగస్ట్ 15 ఆరోజే మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. కానీ నాకు మాత్రం స్వాతంత్ర్యంపోయింది." నీరసంగా చెప్పాడు రఘు.

—జి. ఎస్. శంకరరావు (హైదరాబాద్)

మేం విడిపోయి రెండు నెలలవుతుందనుకుంటా—

ఓ రోజు నేను ఆఫీసునుండి ఇంటికి వచ్చాను.

ఇంటిముందు తచ్చాడుతూ అతను కనిపించాడు

మనిషి కుచ్చించి పీక్కుపోయిన మొహంతో మాసిపోయిన బట్టలతో ఎండిపోయిన జుట్టుతో, దీనమైన చూపులతో నా వాకిట ముందు నిలబడ్డాడు

నేను మాట్లాడకుండా తాళం తీసి లోనికి నడిచాను.

రెండు నిముషాల తర్వాత అతను లోనికొచ్చాడు.

"ఎందుకొచ్చావ్" అన్నాను కోపంగా.

"నన్ను క్షమించు"

"సారీ !"

"నీకు అన్యాయం చేశాను"

"ఇప్పుడు న్యాయం చేయడానికి వచ్చావా ?"

"కాదు. నీవు నన్ను క్షమిస్తావనే ఆశతో కావాలంటే నీ కాళ్ళమీద పడతాను"

"అందుకు నీకు అర్హత లేదు"

"నీవు నన్ను వదలేశాక నా పరిస్థితి చాలా హీనంగా దిగజారిపోయింది"

"అందుకు నన్నేం చేయమంటావ్"

"ఇప్పుడు నేను పూర్తిగా మారిపోయాను. జరిగింది మర్చిపోదాం. నీవు అంగీకరిస్తే మనిద్దరం కలిసి వుందాం"

"ఎలా ! మళ్లీ కాపురం చేద్దామా ?"

"నీ ఇష్టం"

"మనం డైవోర్సు తీసుకున్నాం. ఆ సంగతి గుర్తుందా ?"

"అందుకే బాధ పడుతున్నాను"

"అయితే వెంటనే ఇక్కడ్నుంచి వెళ్లు"

అతను మాట్లాడలేదు

అతని పట్ల జాలి కలగటం లేదు. అసహ్యం కలుగుతోంది.

"నన్ను క్షమించలేవా ?"

"నిన్ను క్షమించి నేను ఆత్మవంచన చేసుకోలేను"

"నీ విషయంలో నేను తప్పుచేసి ఉండొచ్చు నీవు లేకపోతే నాకు బ్రతుకులేదనే సంగతి నీకు తెలుసు నిర్దయగా నన్ను వదలి వెళ్ళిపోయావు. నేనెలా బ్రతకాలి"

"ఉద్యోగం చేసుకొని బ్రతుకు"

"ప్రయత్నించాను. కాని ఎక్కడా చిన్న ఉద్యోగం కూడా దొరకలేదు. భోజనం చేసి మూడు రోజులయింది"

నా మనస్సు చివుక్కుమంది.

అతని కళ్ళలో సన్నటి కన్నీటిపొర !

"నీవు నన్ను క్షమించకపోయినా ఫర్వాలేదు. నీవు మన్నిస్తే నాదో కోరిక"

"ఏవిటది ?"

"నాకు నీవు ఉద్యోగం ఇవ్వు"

"ఉద్యోగమా !"

"అవును. నీ ఇంట్లో పనిమనిషిగా పని మనిషిగా నయినా నన్ను పెట్టుకో. నీవు తిన్నదాంట్లో మిగిలింది నాకు పెట్టు"

అట్టడుగు మెట్టుమీద నిలబడి అతను అంటున్న ఆ మాటలకు గిలగిల్లాడిపోయాను. నా గుండెల్లోంచి ఆవేదన తన్నుకొచ్చింది. జాలి వెల్లువవుతోంది

నో ! అతనిమీద జాలి చూపించడమా !

అతను ఎలాపోతే నాకేం అతని నీడ కూడా నా గుమ్మంలో పడకూడదు.

నా ముందు తలవంచుకొని నిలబడ్డాడతను.

నేను మౌనంగా లోపలికి వెళ్ళి వంద రూపాయల నోటు తీసుకొచ్చాను.

"తీసుకో. ఇంతకుమించి నేను ఎటువంటి సహాయం చేయలేను" అన్నాను.

అతను నోటువేపు కొన్ని నిముషాల పాటు చూస్తుండిపోయాడు.

నేను అసహనంగా నిలబడిపోయాను.

అతను నా మొహంలోకి చూసి గిరుక్కున వెనుదిరిగిపోయాను

వంద రూపాయలనోటు నన్ను వెక్కిరించినట్టనిపించింది.

ఆ క్షణంలో అతనిక్కూడా ఆత్మాభిమానం వుందనుకొన్నాను.

ఎందుకో ఒక్కసారిగా నాకు దుఃఖం ముంచుకొచ్చింది.

బెడ్ మీద బోర్లాపడి వెక్కి వెక్కి ఏడ్చాను.

ఆట తరువాత అతను నాకు కనిపించలేదు.

ఇటీవలే మేం కాపురం వున్న ఇంటిని అతను ఖాళీచేసి వెళ్ళిపోయాడని తెలిసింది. ఎక్కడికి వెళ్ళిపోయాడో ఎవరూ చెప్పలేకపోయారు

అతను ఎప్పుడయినా కనబడతాడేమోనని ఎదురు చూస్తున్నాను.

ఆఖరి కోరిక

—ఎవిఎమ్



నేను మరో వూరు ట్రాన్స్‌ఫరై పోయాను.

ఈ రెండేళ్ళలోనూ ఒంటరితనం బాగా అలవాటుయిపోయింది. కానీ- ఏదో వెలితి మిగిలిపోతూనే వుంది.

చాలామంది మగాళ్లు నా చరిత్ర తెలుసుకొని నాకు చేరువ కావడానికి ప్రయత్నించారు నేను వాళ్ళను దూరంగానే వుంచాను. వాళ్ళలో చాలామందికి పెళ్ళిళ్లు అయిపోయాయని నాకు తెలుసు ఇంట్లో పెళ్ళాం వుండగా బయట మరో ఆడదాని కోసం ప్రయత్నిస్తున్న వీళ్ల-వీళ్ళలో నా మీద ఎటువంటి ఆలోచనలు వున్నాయో గ్రహించుకోగలను.

ఒంటరిగా వున్న ఆడదన్నీ-మొగుడు వదలేసిన ఆడదన్నీ ప్రతీ మగాడికి లోకువే!

రోజులు గడిచిపోతున్నాయి.

ఓసారి హఠాత్‌గా బజార్లో కనిపించాడు.

ఆశ్చర్యానందాలతో వుక్కిరిబిక్కిరయిపోయాను.

నా మనసులో ఏ మూలో అతని మీద నాకింకా ప్రేమ వుందనిపించింది.

అతనిలో ఏవో మార్పులు... ఖరీదయిన బట్టల్లో మెరిసిపోతూ, కళ్ళలో వెలుగుల్ని నింపుకొని హుందాగా వున్నాడు.

"బావున్నావా" అతడే పలకరించాడు

నేను తలూపాను.

"ఈ ఊరెందుకొచ్చావ్?"

"ట్రాన్స్‌ఫరయింది"

"అయితే తరచూ నిన్ను చూస్తూండొచ్చన్న మాట"

నవ్వేశాను.

"పెళ్ళి చేసుకున్నావా?"

"లేదు"

"అదేం! ఎవ్వరూ దొరకలేదా?"

"నాకు ఆ ఆలోచనే లేదు"

అతను నవ్వి "యవ్వనాన్ని వృధాపర్చుకొంటున్నావ్ నావరకూ నేను మరో పెళ్ళి చేసుకున్నాను" అన్నాడు

నాలో ఎక్కడో వ్యధాతరంగం లేచి విరిగి పడింది.

అతను మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడు.

మరి నేను?

నా భార్య నీకంటే అందంగా వుంటుంది. నాకు అనుకూలమైన భార్య దొరకడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మా ఇంటికి రాకూడదూ నా భార్యను పరిచయం చేస్తాను"

"ఇప్పుడు కాదు వీలున్నప్పుడు వస్తాను అడ్రస్ చెప్పు"

చెప్పాడు.

"నీవు ఉద్యోగం చేస్తున్నావా?" అడిగాను

"ఆ...నీకంటే ఎక్కువే సంపాదిస్తున్నాను"

ఇద్దరం విడిపోయాం

అతను రెండో పెళ్ళి చేసుకున్నాడనే వాస్తవాన్ని భరించలేకపోతున్నాను. నేను కాదని దూరంగా విసిరేసిన మనిషి రెండో పెళ్ళి చేసుకున్నాడు

ఆ రాత్రంతా నిద్రపట్టలేదు

ఒంటరితనం...వ్యధాతప్తం...నైరాశ్యం...శూన్యం...బ్రతుకులో వెలితి!

వారంరోజుల తర్వాత అతను యిచ్చిన అడ్రసు వెతుక్కుంటూ వెళ్ళాను.

అతను ఇంట్లో లేడు.

అతను చెప్పినట్లు ఆమె అందంగానే వుంది.

"ఎంతసేపట్లో వస్తాడు?" కూర్చుంటూ అడిగాను

"ఏమో తెలీదు! మీరు ఆయనకు బాగా తెలుసా?" ఆమె అంది.

"మూడేళ్ళ సహచర్యం"

"అంటే?"

"మీ వారికి మొదటి భార్యను నేను"

ఆమె విస్మయంగా చూసింది.

"ఏమిటీ అలా చూస్తున్నారు? నమ్మలేకపోతున్నారా? నేనే ఆయనకు విడాకులిచ్చాను."

"ఆయనకు ముందొక పెళ్ళి అయినట్లు నాకు తెలీదు"

ఆశ్చర్యపోయాను. అతను ఈమెకు ఏం చెప్పలేదా?

"అతనేం ఉద్యోగం చేస్తున్నాడు?" అడిగాను.

"ఉద్యోగమా? లేదు...లేదు"

"లేకపోవడమేమిటి? అతనేం వుద్యోగం చేయడంలేదా?"

"నేను వున్నంతకాలం వారికి వుద్యోగం చేసే అవసరంలేదు"

"అంటే! మీరు వుద్యోగం చేస్తున్నారా?"

"లేదు"

అయోమయంగా చూశాను

"మీరు ఏమీ అనుకోనంటే మిమ్మల్నో మాట అడుగుతాను"

"అడుగు"

"ఇప్పుడు నన్ను తార్చుతున్నట్లే అప్పుడు మిమ్మల్ని కూడా తార్చేవారా?"

మిన్ను విరిగి మీద పడినట్లు అదిరిపడ్డాను.

మౌనంగా అక్కణ్ణుంచి లేచి వచ్చేశాను ❋

